పత్రికాప్రకటన కాకినాడ జూలై 16, 2019.

ఆశ, అంగన్ వాడీ వర్కర్, ఎ.ఎన్.ఎంలు ముగ్గురు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని జాయింట్ కలక్టరు లక్ష్మిశ ఆదేశించారు.

మంగళవారంనాడు వైద్య ఆరోగ్య శాఖ సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన హెచ్.విలు, పి.హెచ్.ఎన్‌లు, సూపర్‌వైజర్స్, ఆశా నోడల్ ఆఫీసర్స్ తో మాతా శిశు మరణాలు, రక్తహీనత హైరిస్కుప్రెగ్నెసీ కేసులు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టరు లక్ష్మిశ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించుటకు ఆశలకు బాధ్యత అప్పగించి వారధి నియమించడం జరిగిందన్నారు. వైద్య విషయంలో లక్ష్యాలు సాధించడంలో మన జిల్లా 12వ స్థానంలో ఉందని, వైద్య సిబ్బంది, అధికారులు, అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి ప్రగతి సాధించాలని జెసి తెలిపారు. గ్రామాల్లో చదువురానివారు ఉన్నందున ఆశావర్కర్లను నియమించి అక్కడ పెట్టి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని వైద్యాధికారులకు తెలియజేసి సరైన వైద్యమందించుటకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకున్న మూడనమ్మకాల వలన, పౌష్టికాహారం తీసుకోక పోవడం వల్లే రక్తహీనత, హైరిస్కు ప్రెగ్నెసీ, మాతా శిశు మరణాలు జరుగుతున్నాయని వీటిపై గర్భిణీలకు అవగాహన కల్పించి చైతన్య పర్చాలని జెసి చెప్పారు. మాతృ మరణం శిశు మరణం సంభవించకుండ నిరంతరాయంగా వారిని చైతన్యపర్చాలన్నారు. సమాజంలోని ప్రజల ఆరోగ్యం బాగుండాలని ఆశ, ఎ.ఎన్.ఎమ్ లను ఆయా ప్రాంతాల్లో నియమించడం జరిగిందని వారిని బాగు చేయాల్సిన బాధ్యత మీపై ఉందని, జెసి సూచించారు. హెల్త్ విజిటర్స్, సూపర్‌వైజర్లు గ్రామాలకు వెళ్లినప్పుడు ఆశా వర్కరు వస్తున్నారా, మందులు ఇస్తున్నారా అనే వివరాలు సేకరించాలని, హైరిస్కు ప్రెగ్నెసీ వారిని గుర్తించి నెలకోకసారి పిహెచ్ సి వైద్యులచే వైద్య పరీక్షలు చేయించి అవసరమైన మందులు ఇవ్వవల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. గ్రామాల్లో గర్భిణీలు, చిన్నపిల్లలు, బాలింతల విషయంలో మరణాలు వంటి సంఘటనలు జరిగితే ఆశ, అంగన్‌వాడీ, ఎఎన్ఎమ్ లపై చర్యలు చేపడతామని జెసి తెలిపారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్యంనకు ప్రాధాన్యత నిస్తుందని శ్రద్ధ పెట్టి పనిచేసి గ్రామ ఆరోగ్య పరిస్థితిని మెరుగు పరచుటకు అవసరమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టరు లక్ష్మిశ సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.మల్లిక్, డిస్ట్రిక్ కమ్యూనిటీ మొబలైజర్ మణికుమారి, హెచ్.విలు, పిహెచ్ఎన్ లు, సూపర్‌వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)